ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 20.10.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు తమ నియోజకవర్గమైన వారణాశిలో పర్యటించి సుమారు 6 వేల ఒక వంద కోట్ల రూపాయల విలువైన పథకాలకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేస్తారు.

2. అల్జీరియా, మౌరిటానియా, మలావి మూడు దేశాల పర్యటన ముగించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ కొత్త ఢిల్లీ చేరుకున్నారు.

3. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ నేటి నుంచి సింగపూర్ , ఆస్ట్రేలియాల్లో వారం రోజుల పాటు పర్యటిస్తారు.

4. బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన తొలి టెస్ట్ లో న్యూజీలాండ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**PM VARANASI:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు తమ నియోజకవర్గమైన వారణాశిలో పర్యటించి సుమారు 6 వేల ఒక వంద కోట్ల రూపాయల విలువైన పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. మద్యాహ్నం 2 గంటలకు కాశీ చేరుకుని ఆర్జే శంకర నేత్ర వైద్య శాలను ప్రారంభిస్తారు. తర్వాత 4.15 నిమిషాలకు వారణాశిలోని సీగ్రా స్టేడియంలో పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారు. ఈ సందర్భంగా జరిగే సభలో మోదీ ప్రసంగిస్తారు. వారణాశి లోని లాల్ బహదుర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయంలో 2,870 కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టే రన్ వే విస్తరణకు, కొత్త టెర్మినల్ భవనానికి శంకుస్థాపన చేస్తారు. ఆగ్రా,

దర్భంగా, బాగ్ డోగ్రా లలో చేపట్టే పథకాలకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. రేవా విమానాశ్రయం, మా మహమాయ విమానాశ్రయం, సర్వస్వ విమానాశ్రయాలలో నిర్మించిన కొత్త టెర్మినల్ భవనాలకు మోదీ దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభోత్సవం చేస్తారు. 210 కోట్ల రూపాయల ఖర్చుతో ఖేలో ఇండియా, స్మార్ట్ సిటి మిషన్ కింద చేపట్టిన వారణాశి క్రీడా సముదాయం 2,3వ దశల పునర్ అభివృద్ధి కార్యక్రమాలకు కూడా నరేంద్రమోదీ ప్రారంభోత్సవం చేస్తారు.

NEWS ON AIR

**PRESIDENT**

అల్జీరియా, మౌరిటానియా, మలావి మూడు దేశాల పర్యటన ముగించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొత్త ఢిల్లీ చేరుకున్నారు. మూడు దేశాలతో భారత చారిత్రక సంబంధాలలో రాష్ట్రపతి పర్యటన నూతన అధ్యాయం నెలకొల్పింది. జి-20 కి భారతదేశం అధ్యక్షత వహించిన సమయంలో ఆఫ్రికన్ యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందిన ఒక సంవత్సరం తర్వాత ఈ పర్యటన జరిగింది. వారం రోజుల పర్యటనలో , ద్రౌపది ముర్ము మొత్తం 3 దేశాల నాయకత్వంతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు . ప్రవాస భారతీయులతో సంభాషించారు. ఈ పర్యటన ఆఫ్రికాలోని దేశాలతో భారత్‌కు ఉన్న సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుంది.

NSD

**DHARMENDRA PRADHAN**

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ నేటి నుంచి సింగపూర్, ఆస్ట్రేలియాల్లో వారం రోజుల పాటు పర్యటిస్తారు. విద్యా రంగంలో సింగపూర్, ఆస్ట్రేలియా, భారత్ ల మధ్య కీలకమైన సహకారం, భాగస్వామ్యం పెంపొందించే విషయంలో ధర్మేంద్ర ప్రధాన్ పర్యటన దోహదపడుతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈరోజు సింగపూర్ లో ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రసంగిస్తారు. రేపు సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్, ఉప ప్రధానమంత్రి

గన్ కిమ్ యాంగ్, ఇతర సీనియర్ నాయకులతో సమావేశమవుతారు. ఆస్ట్రేలియాలో మూడు రోజుల పాటు ఆయన పర్యటన సాగుతుంది. అక్కడి విద్యా శాఖ మంత్రి జసన్ క్లేర్ తో ఈనెల 23న మెల్ బోర్న్ లో సమావేశమవుతారు. అక్కడ జరిగే ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యా సదస్సు ప్లీనరిలో ధర్మేంద్ర ప్రధాన్ ప్రసంగిస్తారు.

NEWS ON AIR

**SHIVRAJ SINGH**

రైతులు పండించే చోటుకి, వినియోగదారులు కొనే సమయానికి కూరగాయల ధరల్లో తేడాను తగ్గించేందుకు కమిటిని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. కొత్త ఢిల్లీలో జరిగిన వ్యవసాయ సదస్సులో ఆయన మాట్లాడుతూ... పండించిన రైతుకు కిలో 5 రూపాయలు పలికితే, అది వినియోగదారుల దగ్గరికి వచ్చే సరికి కిలో 50 రూపాయలు అవుతోందని, ఈ వ్యత్యాసం గణనీయంగా తగ్గాలని అన్నారు. వ్యవసాయ పరిశోధనలు పొలాలకు చేర్చే ఉద్దేశ్యంతో వచ్చే నెల నిర్వహించే కృషి చౌపాల్ కార్యక్రమ ప్రణాళికను చౌహాన్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. దేశ వ్యాప్తంగా ఉన్న 730 కృషి విజ్ఞాన కేంద్రాల పనితీరు మెరుగుపడాలని, రాష్ట్ర ప్రభుత్వాలు, విశ్వ విద్యాలయాలు, భారత వ్యవసాయ పరిశోధనా సంస్థల మధ్య సమన్వయం పెరగాలని కూడా శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

NEWS ON AIR

**POLITICAL ACTIVITIES MH**

మహరాష్ట్రలో రాజకీయ పక్షాలు శాసనసభ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నాయి. ముంబైలో మహ వికాస్ అగాడి నాయకులు ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. శివసేన యూబిటి ఎంపి సంజయ్ రౌత్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలే, శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు విజయ్ వాడేటివార్, ఎన్సీపి నాయకుడు జితేంద్ర ఔహాడ్, ఎన్సీపి అధ్యక్షుడు జయంత్ పాటిల్, తదితర నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మహరాష్ట్ర

శాసనసభ ఎన్నికలకు ఎల్లుండి నోటిఫికేషన్ జారీ అవుతుంది. నవంబర్ 20వ తేదిన ఒకే దశలో రాష్ట్రంలోని 288 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 23న ఓట్లు లెక్కిస్తారు. నాందేడ్ లోక్ సభ స్థానానికి నవంబర్ 20న ఉప ఎన్నిక జరగనుంది. కాంగ్రెస్ పార్టీ రవీంద్ర చవాన్ ను తన అభ్యర్థిగా ఈరోజు ప్రకటించింది. లోగడ నాందేడ్ ఎంపిగా సేవలందించి గత నెలలో మరణించిన వసంతరావ్ చవాన్ కుమారుడైన రవీంద్ర చవాన్ ను కాంగ్రెస్ పోటీలో నిలుపుతోంది.

NEWS ON AIR

**BJP BY-ELECTIONS**

అసోం, బీహార్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ శాసనసభ స్థానాలకు, కేరళలోని ఒక పార్లమెంట్ స్థానా నికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికలకు అభ్యర్థుల పేర్లను బీజేపీ విడుదల చేసింది. కేరళలో త్వరలో జరగనున్న వాయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ వాద్రాపై - నవ్య హరిదాస్‌ను పార్టీ పోటీకి నిలుపుతోంది. అసెంబ్లీ ఉప ఎన్నికల కోసం బీజేపీ అస్సాంలో మూడు స్థానాల్లో , బీహార్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్‌లో రెండు స్థానాల చొప్పున, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లో ఆరు స్థానాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది.

NSD

**JHARKHAND BJP FIRST LIST**

జార్ఖండ్ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే 66 మంది అభ్యర్థుల తో కూడిన తొలి జాబితాను బిజెపి విడుదల చేసింది. మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ కి ధన్వార్ స్థానాన్ని, మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ కు సరైకెల్ల స్థానాన్ని కేటాయించారు. మతారా స్థానం నుండి సీతా సోరెన్, జగన్నాథ్‌పూర్ నుండి గీతా కోడా, చైబాసా నియోజకవర్గం నుండి గీతా బల్మూచు పేర్ల ను పార్టీ ఖరారు చేయగా , సి.పి. సింగ్ రాంచీ స్థానం నుండి నామినేషన్ వేశారు. ఎన్డీయే సీట్ల పంపకం ప్రకారం బీజేపీ 68 స్థానాల్లో పోటీ చేస్తుంది.

మిగిలిన రెండు స్థానాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించ   వలసి వుంది . ఇండి కూటమి  కూడా తాము పోటీ చేసే స్థానాలకు ప్రకటించింది.

NSD

**CRICKET:**

బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియంలో భారత్ , న్యూజిలాండ్ జట్ల మధ్య జరి గిన తొలి టెస్ట్ లో న్యూజీలాండ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. భారత్ తొలి        ఇన్నింగ్స్ లో  46 పరుగులు మాత్రమే చేసింది.  రెండవ ఇన్నింగ్స్ లో  462 పరుగులు చేసి , న్యూజీలాండ్ కు 107 పరుగుల విజయ లక్ష్యాన్ని ముందుంచింది.

NSD

## WOMEN'S T20

మహిళల టి-20 వరల్డ్ కప్ క్రికెట్ లో ఈరోజు దుబాయ్ లోని అంతర్జాతీయ క్రీడా మైదానంలో న్యూజీలాండ్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7.30 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ లో ఎవరు గెలిచినా తొలిసారి చాంపియన్ షిప్ సాధించిన ఘనత దక్కించుకుంటారు. మొదటి సెమీ ఫైనల్ లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా చేతిలో ఓడిపోవడంతో నాల్గవ సారి ప్రపంచకప్ సాధించాలన్న ఆస్ట్రేలియా ఆశలు నెరవేరలేదు. దక్షిణాఫ్రికా దీంతో ఫైనల్ కు చేరేందుకు అవకాశం ఏర్పడింది. టోర్నమెంట్ చరిత్రలో ఆస్ట్రేలియా కు రెండవసారి నిరాశ ఎదురైంది.

NEWS ON AIR

## PM VARANASI:

Prime Minister Narendra Modi will visit his parliamentary constituency Varanasi today and launch projects worth around 6,100 crore rupees. He will reach Kashi at around 2 PM and will inaugurate RJ Sankara Eye Hospital. Thereafter, at around 4:15 PM, he will inaugurate and lay the foundation stone of multiple development projects at Sigra Stadium in Varanasi. Prime Minister will inaugurate the RJ Sankara Eye Hospital. The hospital will offer comprehensive consultations and treatments for various eye conditions. Prime Minister will also address the gathering on the

occasion. In line with his commitment to boost connectivity, Prime Minister will lay the foundation stone for expansion of airport runway and construction of a new terminal building and allied works of Lal Bahadur Shastri International Airport, Varanasi worth around Rs 2870 crore. He will also lay the foundation stone of New Civil Enclave at Agra, Darbhanga and Bagdogra airport. and will inaugurate new terminal buildings of Rewa Airport, Maa Mahamaya Airport, Ambikapur and Sarsawa Airport virtually. Prime Minister will inaugurate Phases 2 and 3 of redevelopment of Varanasi Sports Complex worth over Rs 210 crore under Khelo India scheme and the Smart City Mission.

The project at sigra Stadium which will be inaugurated by Mr. Modi today aims to create a state-of-the-art sports complex featuring a National Centre of Excellence, players' hostels, sports science centre, practice fields for various sports, indoor shooting ranges, combat sports arenas among others. Talking to Aaakashwani News, Lalit Upadhyay, the star hockey player and member of India's medal winning squad at Paris olympics, said that the efforts of state and central governments are going to boost sports in the Poorvanchal region.

**PRESIDENT**

President Droupadi Murmu has reached New Delhi after the completion of her three-nation visit to Algeria, Mauritania and Malawi. The visit has added a new chapter to the historic relation of India with Algeria, Mauritania and Malawi. The visit came a year after the African Union was made a permanent member of G20 during India's Presidency. During the week-long visit, President Droupadi Murmu held bilateral meetings with the leadership of all the three countries and interacted with Indian diaspora. This visit has reaffirmed India's strong commitment to further strengthen its existing cordial relations with the countries in Africa.

**DHARMENDRA PRADHAN**

Union Minister for Education Dharmendra Pradhan will be on a seven day visit to Singapore and Australia beginning today. The visit is expected to foster collaboration, participation, and synergy in critical areas of mutual interest in education. In the first leg of his two-day visit to Singapore, Mr Pradhan will address the members of Indian diaspora today. Mr Pradhan

will meet the Prime Minister of Singapore Lawrence Wong and Deputy Prime Minister Gan Kim Yong and other senior leaders tomorrow.

During his three day visit to Australia, the Education Minister will meet Minister for Education, Jason Clare MP in Melbourne on 23rd of this month. He will also deliver the Plenary address at the Australian International Education Conference.

On 24th of October, Mr Pradhan will visit Auburn Long Day Child Care Centre in Sydney to explore opportunities for partnerships in educating early childhood education workforces. He will also interact with the representatives of the Innovative Research Universities and attend the 2nd Australia India Education and Skills Council. On 25th of this month, he will visit the Granville South Creative and Performing Arts High School and the site of the Macquarie Park Innovation District.

**SHIVRAJ SINGH**

Union Agriculture Minister Shivraj Singh Chouhan has said that the government will establish a committee to address the stark disparity between farm-gate prices and retail costs of horticulture produce. Addressing an agricultural conference in New Delhi, he said, while farmers sell vegetables at 5 rupees a kilo, consumers end up paying 50 rupees and this gulf needs to narrow. Mr Chouhan also unveiled plans to launch 'Krishi Chaupal' next month, an initiative aimed at bridging the lab-to-land gap in agricultural research. He emphasised upon the need to optimise the functioning of over 730 Krishi Vigyan Kendras (KVKs) across India, highlighting concerns about their fragmented management under various authorities, including ICAR, universities, and state governments. The minister called upon states to develop model farms spanning 2 to 2.5 acres to demonstrate best practices in agriculture. Mr Chouhan said, agriculture is India's economic backbone and no progress is possible without strengthening this sector.

**POLITICAL ACTIVITIES MH**

Political activities are gaining momentum in Maharashtra ahead of the upcoming assembly elections. The Maha Vikas Aghadi leaders held an important meeting in Mumbai. Shiv Sena (UBT) MP Sanjay Raut, Maharashtra Congress President Nana Patole, Leader of the Opposition in

the Maharashtra Assembly Vijay Wadettiwar, NCP leader Jitendra Awhad, NCP President Jayant Patil, and other leaders attended the Maha Vikas Aghadi (MVA) alliance meeting. The notification for the Maharashtra Assembly polls will be issued on 22nd October. Single-phase polling for all 288 assembly seats in Maharashtra will be held on 20th November 2024, while the counting of votes will take place on 23rd November. The by-poll for the Nanded Lok Sabha seat is also scheduled for 20th November. The Congress today named Ravindra Chavan, the son of the late Vasantrao Chavan, as its candidate for the seat. Congress MP Vasantrao Chavan, who represented Nanded, passed away in August.

**WOMEN'S T20**

In the Women's T20 Cricket World Cup, New Zealand will face South Africa in the summit clash at the Dubai International Stadium this evening. The match will start at 7.30 PM, IST. With both teams reaching the summit clash, the tournament is guaranteed a fresh champion for the first time since 2016. South Africa entered the final after defeating Australia in the first semifinal, ending Australia's hopes of winning their fourth T20 World Cup in a row. It was only the second time in the tournament's history that Australia's winning streak has been broken. While New Zealand, in the second semifinal won a thrilling match against the West Indies, finally overcoming the heartbreak of their loss to the same team in the 2016 semifinal.